సూర్య
నేటి దినపత్రిక
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,12 మార్చి 2024


# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి - ఎమ్మెల్యే చినరాజప్ప



**పెద్దాపురంరూరల్,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. సోమవారం పెద్దాపురం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు అభివృద్ధి కమిటి సమావేశం సూపరింటెండెంట్ డా.జి.సూర్యకుమారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొని మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపరచాలని, అలాగే సిబ్బంది పేషెంట్ల పట్ల సున్నితంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఫార్మసిస్ట్ సిహెచ్.కమల కుమారి మాట్లాడుతూ మందుల నిల్వ కొరకు రెండు రిఫ్రిజిరేటర్లు కావాలని ఆమె తెలుపగా, వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ దాతలను ఫోన్ ద్వారా సంప్రదించి, వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ఆసుపత్రి అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డా.విజయ్‌శేఖర్, అభివృద్ధి కమిటి సభ్యులు మామిడి ఈశ్వరరావు, చల్లా బ్రహ్మాజీ, టిడిపి నాయకులు రంధి సత్యనారాయణ, తూతిక రాజు, కొరిపూరి రాజు, కొల్లి రాజు, బేదంపూడి సత్తిబాబు, విరోధుల రాజేశ్వరరావు, కసిరెడ్డి సత్యనారాయణ, ఆసుపత్రి సిబ్బంది హెడ్ సిస్టర్ రమాదేవి, వల్లి, కిశోర్, ఆనంద్‌బాబు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కొలమూరు సచివాలయం - 1,2,3 పరిధిలో

## ఒక్కొక్కటి రు.62.40 లక్షలతో నిర్మించిన 3 వెల్నెస్ సెంటర్లు..

**-రెండు రక్షిత మంచినీటి ఓవర్ ట్యాంక్‌లు పైపులైన్లు,**

**కొళాయిలను ప్రారంభించిన మంత్రి వేణుగోపాలకృష్ణ**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** పేద ప్రజల ఆరోగ్య రక్షణ ప్రభుత్వ బాధ్యతని దానిని పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా ప్రతి గ్రామంలో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం రాజమండ్రి రూరల్ కోలమూరు, రాయుడుపాకలు గ్రామపంచాయతీలో రు. 1.85 కోట్లతో నిర్మించిన వెల్దర్ సెంటర్ల భవనాలను, రక్షిత మంచినీటి పథకం పైపులైన్లు, కొళాయిలను మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధమికనిస్తూ ప్రతి గ్రామంలో వెల్నెస్ సెంటర్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 55వేల మంది వైద్య సిబ్బందిని ప్రభుత్వ నియమించిందన్నారు. అదేవిధంగా ప్రజా ఆరోగ్య దృష్ట్యా ఆరోగ్యశ్రీ,ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానాన్ని ప్రభుత్వం తీసుకురావడం జరిగింది అన్నారు. కొలమూరు సచివాలయం 1,2,3 పరిధిలో ఒక్కొక్కటి రు.20.80 లక్షల రూపాయలతో నిర్మించిన 3 వెల్నెస్ సెంటర్లను ప్రారంభించామన్నారు. అదేవిధంగా జల జీవన పథకంలో భాగంగా రక్షిత మంచినీటి సరఫరా కొరకు సరఫరా కొరకు కోలమూరు గ్రామంలో రు.58.50 లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ ట్యాంక్ మరియు పైపులైన్లు కొళాయిలతోను, రాయుడుపాపల గ్రామంలో 63.90 లక్షల వ్యయంతో నిర్మించిన 90 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ ట్యాంక్ మరియు పైపులైన్లు కొళాయిలను ప్రారంభించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

**-లబ్ధిదారులైన రైతులకు లంక భూముల లీజుకు సంబంధించి హక్కు పత్రాలనుమంత్రి వేణుగోపాలకృష్ణ :-** వెంకటనగరం గ్రామపంచాయతీలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన110 మంది రైతులకు ఒక్కొక్కరికి 79 సెంట్లు చొప్పున సుమారు 87 ఎకరాలు 5 సంవత్సరాలు లీజు క్రింద సాగు చేసుకునేందుకు ప్రతిపాదించిన కాలానికి సంబంధించిన పట్టాలను మంత్రి రైతులకు అందజేశారు. తొర్రేడు గ్రామంలో అసైన్డ్ భూములు సాగు చేస్తున్న రైతులకు శాశ్వత హక్కు పత్రాలను మంత్రి వేణుగోపాలకృష్ణ అందించారు. ఫ్రీహోల్డ్ గా తొర్రేడుగ్రామానికి చెందిన రైతులు సోడదాసి సుబ్బారావు,మెప్పెల్లి రాజులకు ఒక్కొక్కరికి 1ఎకరం 1 సెంటు చొప్పున 2 ఎకరాల 2 సెంట్లు, రాయుడు రాజ్‌కుమార్ 94 సెంట్లు భూమిని, ఇప్పటి వరకు అసైన్డ్ భూముగా సాగు చేస్తున్న ఈ ముగ్గురు రైతులకు ఆ భూమిపై హక్కును కల్పిస్తూ మంత్రి వేణుగోపాల కృష్ణ హక్కుపత్రాన్ని వారికి అందించారు.కొత్తగా తొర్రేడు గ్రామంలోని మరో ఇద్దరు రైతులు బేదంపూడి చిట్టియ్య, కొండ పద్మ 0.425 సెంట్లు అసైన్డ్ భూమిని వారు సాగు చేసుకునేందుకు మంత్రి వేణుగోపాలకృష్ణ హక్కు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి తొర్రేడు వెంకటనగరం, కోలమూరు గ్రామాల్లోని పలు వీధుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాల ప్రయోజనాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో మెరుగైన శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటి తహసీల్దార్ రమ్య, స్థానిక నాయకులు మోతారమేష్, గుమ్మడి వీర్రాజు,కొల్లపుశ్రీను, చోడదాసిసురేష్,మోతావినోద్, కొల్లపువీరవెంకన్న, కాతేరు మాజీసర్పంచ్ ఆచంటవెంకటసుబ్బారాయుడు, ఆచంట కళ్యాణ్, చోడదాసి సుబ్బారావు, మెప్పిలిరాజు, పంచాయతీకార్యదర్శి చెరుకూరిరాణి,విఆర్‌వోలు పాల్గొన్నారు.

# లక్ పతి దీదీ లబ్ధిదారులకు ధృవ పత్రాలు జారీ

## -కలెక్టర్ మాధవీలత




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** లక్ పతి దీదీ పథకం ద్వారా జిల్లాలో 21 స్వయం సహాయక సంఘాలకు రూ.30 లక్షలు రుణాలను, 1188 స్వయం సహాయక సంఘాలకు రుణాలు కింద రూ.113 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలను అందించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో సంభందిత ఏస్ హెచ్ జి మహిళా సంఘాలకు రూ.30 లక్షలు, రూ.112.86 కోట్ల చెక్కు ను జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ తో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, జిల్లాలో బ్యాంక్ లింకేజి ద్వారా జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ద్వారా 1188 స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు రూ.112 కోట్ల 86 లక్షల మేర బ్యాంకు రుణాలు అందచెయ్యడం జరిగిందన్నారు. మహిళా ఆర్థిక సాధికారతే ప్రధాన లక్ష్యంగా "పి ఎమ్ లక్ పతి దీదీ" పథకం ద్వారా లక్ష కంటే తక్కువ ఆదాయం కలిగిన మహిళలు నైపుణ్యభివృద్ధి కల్పించడం జరుగుతోందని అన్నారు. ఈ స్కిల్ ట్రైనింగ్ లో భాగంగా మహిళలకు ఎల్ ఈ డీ బల్బులు, ప్లంబింగ్, డ్రోన్ రిపెయిరింగ్ మొదలైన టెక్నికల్ స్కిల్స్ నేర్పించడం జరుగుతోందని, అందులో భాగంగా దేవరపల్లి, అనపర్తి, పెరవలి మండలాలకు గ్రామ రివాల్వింగ్ నిధి, కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ ద్వారా రూ..30 లక్షల మేర ఆర్థిక సహాయం అందించి ప్రోత్సాహం అందించడం జరుగుతున్నట్లు తెలిపారు. తద్వారా పై మూడు మండలాలకు చెందిన 21 స్వయం సహాయక సంఘాలకు చెందిన 210 మంది మహిళలకు ప్రయోజనము చేకూర్చడం జరిగిందన్నారు. ఈ పథకం లబ్ది పొందాలంటే మహిళా స్వయం సహాకార సంఘంలో సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు, అడ్రస్ ప్రూఫ్, బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఆదాయ ధ్రువీకరణ, ఇన్ కం సర్టిఫికేట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, ఇమెయిల్ ఐడీ కలిగి ఉండాలి.జిల్లా జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ మాట్లాడుతూ, ఈ పథకం ప్రధాన లక్ష్యం పేద మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించి వారిని లక్షాధికారులను చేయడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు..స్వయం సాధికారికతను సాధించడం కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, డి ఆర్ డీ ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. వి వి ఎస్ మూర్తి, స్త్రీ నిధి ఏ జి ఎమ్ ధర్మేంద్ర, జిల్లా సంఖ్య అధ్యక్షురాలు కే. సుజాత , ఏరియా కో ఆర్డినేటర్ వై. జనార్ధన్ రావు, లబ్దిదార మహిళలు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ స్పందన లో 30 అర్జీలు స్వీకరణ

## -కమిషనర్ దినేష్ కుమార్




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రానున్న వేసవిని దృష్ట్యాలో ఉంచుకొని నగరపాలక సంస్థ పరిధిలో త్రాగునీటి సమస్య లేకుండా సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం నగర పాలక సంస్థ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి 30 అర్జీలను స్వీకరించామన్నారు. ఈ సందర్భంగా కే . దినేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతనిస్తూ పరిష్కరించాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు..ఆస్తి పన్ను పెండింగ్ బకాయిలు వసూలు చెయ్యడం కోసం ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలన్నారు. ఇంటి పన్ను కోసం వచ్చె అర్జీలను స్వీకరించి, త్వరిత గతిన డిమాండ్ జారీ చేయాలన్నారు.

## ఆదిత్యలో ఏపిపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో వర్క్ షాప్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధ్వర్యంలో ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్ అనే అంశంపై విద్యార్థుల అభివృద్ధి శిక్షణా కార్యక్రమం సోమవారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆరు రోజుల పాటు కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రతినిధి ఎస్ వరప్రసాద్ నిర్వహిస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి అని డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎస్ రమాశ్రీ, విభాగాధిపతి డాక్టర్ ఎం వి రాజేష్, వర్క్ షాప్ కోఆర్డినేటర్ ఎం రాజబాబు మరియు ఇతర అధ్యాపకులు అభిప్రాయపడ్డారు.

## ఆర్డీవో కార్యాలయ స్పందనలో ఎనిమిది అర్జీలు స్వీకరణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** స్పందనలో వచ్చే అర్జీలను త్వరితగతిన నాణ్యతతో కూడిన పరిష్కరించాలని కె ఆర్ సి డివిజన్ తహసిల్దార్ సత్యనారాయణ రాజు అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఆర్డీవో తరపున కెఆర్సి డివిజన్ తహసిల్దార్ సత్య నారాయణ రాజు పాల్గొని ప్రజలనుంచిఅర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రాజు ప్రజల నుంచి వచ్చిన ఎనిమిది అర్జీలను స్వీకరించారు. ఈరోజు పింఛను, రెవిన్యూ, రైతు భరోసా మంజూరు కొరకు దరఖాస్తు తదితర అంశాలకు సంబంధిచి ఎనిమిది మంది నుంచి అర్జీలను స్వీకరించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం స్పందన, జేకేసి ద్వారా ప్రజా ఫిర్యాదులు పరిష్కారము చేసే విధానం లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

# మార్చి 17వ తేదీన జిల్లాలో గ్రూప్ వన్ పరిక్షలకు 25 కేంద్రాలు



-పరీక్షా కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలి

-ముందస్తుగా ఆయా కేంద్రాలను తనిఖీ చేసి నివేదిక అందచేయాలి

-ఆదివారం పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులు

-పేపర్ -1 ఉదయం 10.00నుంచి మ 12.00 వరకు పరీక్షలు

-పేపర్ -2 మ.2 నుంచి సాయంత్రం 4 వరకు -జిల్లా కలెక్టర్ మాధవీలత

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా పరిధిలో మార్చి 17 వ తేదీ ఆదివారం 25 పరీక్షా కేంద్రాలలో ఏపిపిఎస్సి గ్రూప్ 1 పరీక్షలు అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు నోడల్ , రూట్ అధికారులు ముందస్తుగా ఆయా కాలేజీల, స్కూల్స్ యాజమాన్యాలు, ప్రధానోపాధ్యా యులతో సమావేశం నిర్వహించి నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలక్టరేట్ లో గ్రూప్ 1 పరిక్షల నిర్వహణా నేపథ్యంలో అధికారులకి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, మార్చి 17 వ తేదీ ఆదివారం తూర్పు గోదావరీ జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలలో గ్రూప్ 1 ఎపిపి ఎస్సి పరీక్షల నిర్వహణా కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ పరీక్షల నిర్వహణ కి జిల్లా స్థాయి లో నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 25 న నిర్వహించినా గ్రూప్ 2 పరీక్షలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరిక్షల కోసం 8,258 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సర్వీసులల్లో గ్రూప్ వన్ పరీక్షలు అత్యంత ప్రాధాన్యత కలిగిన పరీక్షగా పేర్కొన్నారు. పరీక్షలకు సంసిద్ధం అయినా అభ్యర్థులు అధిక శాతం హజరు కానున్నట్లు తెలిపారు.. ఆయా కేంద్రాలలో హాజరయ్యే అభ్యర్థులకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. తనిఖీల్లో భాగంగా మహిళలకు ప్రత్యేక క్లోస్డ్ గది ఏర్పాటు చేయడం ద్వారా తనిఖీలు నిర్వహించాలన్నారు. విద్యుత్, త్రాగునీటి, తదితర కనీస అవసరాలు, మెడికల్ క్యాంపులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఉదయం పేపర్ 1 పరిక్ష ఉదయం 10.00 నుంచి మ.12.00 గంటల వరకు, మధ్యహ్నం పేపర్ 2 పరీక్ష మ.2.00 గంటల నుంచి సా.4.00 గంటల వరకు జరుగుతాయన్నారు. ఎపిపి ఎస్సి అధ్వర్యంలో రెండూ రోజుల్లో కాలేజి, స్కూల్స్ ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా కేంద్రాల కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్లు , ఇన్విజిలేటర్లు , రూట్ ఆఫీసర్లు , లైజన్ ఆఫీసర్లు, పరిశీలకులు తగిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. మొబైల్ ఫోన్లు భద్రపరిచేందుకు తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆర్టిసి, రవాణా శాఖ అధికారులు ఆయా రూట్ లలో బస్సులు, ఆటోలని అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతీ కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు ఉంచాలి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, డి ఆర్వో జి. నరసింహులు , డి ఎమ్ సివిల్ సప్లైస్ రాధిక, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎమ్. భాను ప్రకాష్, పి. సువర్ణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 8డివిజన్లలో రు.488.60 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం

## -మంత్రి వేణుగోపాలకృష్ణ



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగు పరిచేదిశగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం రాజమండ్రి రూరల్ నియోజకవర్గం లోని అర్బన్ ప్రాంతంలో 8 డివిజన్ల లో రు.488.60 లక్షల రూపాయలతో పలు డ్రైన్లు, అంతర్గత రహదారులు వంటి పలు నిర్మాణ పనులకు సంబంధించి భూమి పూజ, శంకుస్థాపనల కార్యక్రమాల్లో మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరిచేదిగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం లో అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని ఇందులో భాగంగా ఇప్పటికే 10 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా అమృత్ ద్వారా మరో రు.18 కోట్లతో డ్రైనేజి, త్రాగునీటి కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పేర్కొన్నారు.

-ఇందులో భాగంగా...17వ డివిజన్‌లోని షిర్డీ సాయి నగర్ 1వ వీధిలో రు.40 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులు, 17వ డివిజన్‌లోని అంబికా నగర్, సాయికృష్ణ నగర్ మెయిన్ రోడ్డులో రు. 68 లక్షలతో బిటి రోడ్డు పునరుద్ధరణ, బెర్మ్‌ల అభివృద్ధి పనులు,17 డివిజన్ లో రైల్వే ట్రాక్‌ల పక్కన ఐఎల్టిడి ఫ్లైఓవర్ నుండి ఐఓసీఎల్ వరకు రు. 50 లక్షలతో స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులు, 19వ డివిజన్‌లోని కొండవారి స్ట్రీట్ లోని వివిధ వీధుల్లో రు.10 లక్షలతో సిసి డ్రైన్‌లకు మరమ్మత్తు. పనులు, 20వ డివిజన్‌లోని నిడమర్తి వారి వీధి, కంకటాల వారి వీధి, ఓరుగంటి వారి వీధి, హెూట వారి వీధిల్లో రు.77.60 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు, 28వ డివిజన్‌లోని భరత్ బొమ్మలు వీధి సమీపంలో ఆర్‌సిసి తుఫాను నీటి కాలువ రు.47 లక్షలతో నిర్మాణం పనులు,16వ డివిజన్ ఆదర్శనగర్ లో రు. 109 లక్షలతో అంతర్గత రహదారులు మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులు, 16వ డివిజన్‌లోని ఆవా వాంబే ఇళ్లకు ఆర్‌సిసి డ్రెయిన్ మరియు కవర్ స్లాబ్‌లను నిమిత్తం రు.55 లక్షలతో నిర్మాణం పనులు, 16వ డివిజన్‌లోని బిటి రోడ్డు నుండి ఈస్ట్ రైల్వే స్టేషన్ బుకింగ్ కార్యాలయం నుండి బాలాజీపేట రహదారి వరకు రు.32 లక్షల రూపాయలతో పునరుద్ధరణ పనులకు భూమి పూజ శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని మంత్రి వేణుగోపాలకృష్ణ తెలిపారు. మొత్తం రు.488.60 లక్షల రూపాయలతో రూరల్ నియోజకవర్గం లోని అర్బన్ ప్రాంతంలో పలు డ్రైన్లు,అంతర్గత రహదారులు వంటి పలు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మంత్రి వెంట నగరపాలక సంస్థ ఎస్ ఈ పాండురంగారావు, స్థానిక నాయకులు నగరపాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ హైస్కూల్ లో ఘనంగా ఫేర్ వెల్ వేడుకలు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** మోడరన్ హైస్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో ఆదివారం నిర్వహించిన ఫేర్ వెల్ వేడుకలు ఆసాంతం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి. రావు మాట్లాడుతూ ఒత్తిడి దరిచేరకుండా ఆటవిడుపుగా ఉండటానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. అలాగే రాబోయే పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం అకడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి మాట్లాడుతూ పదవ తరగతి అనేది విద్యార్థి దశలో కీలకమైన మలుపు అని, విద్యార్థులు శ్రద్ధగా పరీక్షల పై దృష్టి కేంద్రీకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆదరించాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.చిట్టిబాబు,హైస్కూల్ స్టాప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థిని మృతి పట్ల నిరసన ర్యాలీ

**-బాణ సంచాపేలి ప్రాణాలు కోల్పోయిన విద్యార్థిని**



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** దేవరపల్లి మండలం త్యాజంపూడి గ్రామానికి చెందిన పుష్ప(16) అనే విద్యార్థి మృతిపట్ల దేవరపల్లిలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. తాడేపల్లిగూడెం రూరల్ వీరంపాలెం గ్రామంలోని శ్రీ బాలాత్రిపుర సుందరి పీఠం ఆధ్వర్యంలో శివరాత్రి రెండవరోజు నిర్వహించిన ఊరేగింపులో బాణాసంచా కాలుస్తుండగా పైకి ఎగరవలసిన టపాసులు ఊరేగింపు చూస్తున్న పుష్ప మీద పడడంతో తలకు తీవ్ర గాయాలు కావటంతో అక్కడకక్కడే మృతి చెందారు ఈ విద్యార్థి యర్నగుడం జడ్పీ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్నారు. పుష్ప అకారణంగా మృతి చెందడంతో విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు సహచర విద్యార్థి ఊహించని రీతిలో మృతి చెందడంతో పుష్పకు నివాళులు అర్పించి శాంతియుత ర్యాలీ చేస్తూ ప్లకార్డులు చేతపట్టి అర్థం లేని ఆచారాలతో ప్రాణాలతో చెలగాటాలు ఆడవద్దని మూఢనమ్మకాలను విడిచిపెడదాం తోటి వారి ప్రాణాలను కాపాడుదాం బాణాసంచా కాల్చొద్దు బాంబులతో ఆటలు వద్దు బతుకులకు సంకెళ్లు వేయొద్దు మానవత్వం మించిన మతం లేదు అంటూ పలు రకాల నినాదాలు చేస్తూ మెయిన్ రోడ్ నందు మానవహారం చేశారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వూబా చంద్రరావు మాట్లాడుతూ సమాజానికి పర్యావరణానికి చేటు కలిగించే బాణాసంచా సంస్కృతి వల్ల ఏర్పడే వాతావరణ కాలుష్యం ధ్వని కాలుష్యం మానవాళికే కాక పక్షి జాతులకు కూడా నష్టం వాటిల్లుతుందని అవి అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ధూళిపూడి రవీంద్ర ఉపాధ్యాయులు ఎం సుధారాణి సిహెచ్ స్వర్ణలత జానకి సురేష్ బాబు పతంజలి ప్రదీప్ చిన్న రామారావు తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల సంఘాలు ఆధ్వర్యంలో సద్భావన సదస్సు




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** హిందూ ధర్మ పరిరక్షణలో కుల పెద్దల పాత్ర అను అంశంపై పిఠాపురం స్థానిక సూర్యరాయ గ్రంథాలయ హాలు నందు సత్య రామచంద్ర రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పది కులాల నుండి 42 మంది సభ్యులు పాల్గొని చర్చించారు. ప్రధాన వక్తగా కొంటిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... కుక్క కులానికి ఆచార, పూజ, వ్యవహారములు వేరువేరుగా ఉన్నప్పటికీ జీవన విధానము ఒక్కటేనని, భగవంతుడు అనేక రూపాలలో ఉన్నప్పటికీ భగవంతుడు ఒక్కడేనని హిందూ ధర్మం చెబుతుందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతివారికి పుట్టుకతోనే గుణము ద్వారా వచ్చే గౌరవం ఏర్పడుతుందని తెలిపారు. సంఘాల సభ్యులు సైతం తమ తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేపూడి శంకర్రావు, శ్రీపాద లక్ష్మణరావు, యోగా శ్రీనివాస్, తమ్మనబోయిన నాగేశ్వరరావు, సుధాకర్, ప్రభాకర్ రావు, రవీంద్రబాబు, శంకరుడు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## 17 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ పంచాయతీ లకు చెందిన 17మంది లబ్ధిదారులు కు సోమవారం ఇళ్లపట్టాలు పంపిణీ చేశారు.మండల పరిషత్ సమావేశపు హాలు నందు ఈ సందర్భంగా ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. జగనన్న ఎన్నికల హామీల్లో ఇచ్చిన నవరత్నాలు పూర్తిగా అమలు చేయడం జరిగిందని అలానే ఏజెన్సీలో గిరిజనులకు కొండపోడి భూమి పట్టాలు, అసైన్డ్ భూమి పట్టాలు, లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరుగుతుందని ఎంపీపీ వెంకటలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులుసింగిరెడ్డి రామకృష్ణ, వైసిపి నాయకులు దాట్ల వెంకటేశ్వరరాజు అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఎంపీడీవోయాదగిరేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, వైసిపి నాయకులు కనిగిరి వీరబాబు, సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు ఉన్నారు.

## జిల్లా స్థాయి స్పందనలో 152 అర్జీలు స్వీకరణ

### -కలెక్టర్ మాధవీలత




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి 152 అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ తో కలిసి స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న అర్జీలను సంబందించి మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత సమయం లో పరిష్కారము చెయ్యాలని ఆదేశించారు. ఈరోజు స్వీకరించిన నిర్వహించిన అర్జీలని తక్షణం పరిష్కారం చెయ్యాలని స్పష్టం చేశారు.

# పిల్లలతో బిక్షటన చేస్తే శిక్షార్హులు

### -బాలలకే చదువే ముద్దు మీద ప్రత్యేక డ్రైవ్

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** జిల్లా స్త్రీ శిశు సంక్షేమ కార్యాలయం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, విద్యాశాఖ & సమగ్ర శిక్షా, లేబర్ డిపార్ట్మెంట్ మరియు పోలీసు డిపార్ట్మెంట్ వారు ఆధ్వర్యంలో సంయుక్తంగా స్థానిక సామర్లకోట పట్టణం, మండలంలో సోమవారం బెగ్గింగ్, స్ట్రీట్ చిల్డ్రన్ మరియు గుడారాలు నంధు వున్న సంచార జాతులు పిల్లలు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, జన సంచారం వున్న వీధులు నంధు ప్రత్యేక డ్రైవ్ లను నిర్వహించడం జరిగింధి. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి, సిచ్.వెంకట్రావు , మండల విధ్యాశాఖాధికార 2 పి.పుల్లయ్య, విధ్యాశాఖ & సమగ్ర శిక్ష ఏ.ఎల్.ఎస్ కోఆర్డినేటర్ కె.హరి కృష్ణ స్థానిక రైల్వ్ స్టేషన్, బస్ స్టేషన్ నంధు ప్రయాణికులకు, అక్కడ రైల్వే సిబ్బంధి బాలలతో అడుక్కోవడం నేరమని, పిల్లలతో బిక్షటన చేస్తే శిక్షార్హులని, బాలలుకేయూ చధువే ముద్ధు అని, యాచించ కుండ పిల్లలు చధువుకొనేలా ప్రోతహించాలని



అవగాహన చేసి వున్నారు. అనంతరం, అమ్మ నమ్మ కాలనీ, సామర్ల కోట నంధుసంచార జాతుల గుడరాలను సంయుక్తంగా సందర్శించడం జరిగింధి.అక్కడ,సంచార జాతుల నివాసితులకు వారి పిల్లలు భవిష్యత్తు, చధువు, ప్రభుత్వ పధకాలు,ఉచిత విధ్య, పిల్లలు హక్కులు మరియు పరిరక్షణ మరియు బాలలపై జరుగుతున్న వేధింపులు అరికట్టడం గురించి బాల్య వివాహాలు నిర్మూలనపై అవగాహన కల్పించడం జరిగింది. బాల కార్మిక వ్యవస్థ బాలలపై హింస ఎటువంటి సమస్యలు లేని బాలల స్నేహపూర్వక సమాజ నిర్మాణానికి అంతా కృషిచేయాలని అన్నారు,ప్రతి బాలిక బాలురకు జీవించేహక్కు అభివృద్ధి చెందే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు అభిప్రాయం తెలియజేసే హక్కు వీటిని కాపాడాల్సిన బాధ్యత సమాజంపై ఉంది అన్నారు. అధెవిదంగా,బాలల చట్టలు పై అవగాహన కలిపించడం జరిగింధి. బాలలపై అక్రమ రవాణా, బాలలపై హింస వెంటనే జిల్లా చైల్డ్ లైన్ 1098 కి లేదా పోలీస్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల సంరక్షణ అధికారి సిచ్.వెంకట్రావు గారు, చైల్డ్ వెల్ఫేర్ అధికారి జంగం సంతోషి, మండల విధ్యాశాఖాధికారి పి.పుల్లయ్య, సమగ్ర శిక్ష ఏ.ఎల్.ఎస్ కోఆర్డినేటర్ కె. హరి కృష్ణ, ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఎన్.ఐ.సి) జె.విజయ, అసిస్టెంట్ లేబర్ అధికారి సత్యనారానాయ జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, కౌన్సెలర్ దుర్గా రాణి, సామర్లకోట పోలీసు సిబ్బంది, రైల్వే పోలీసు సిబ్బంది, సామర్లకోట మండల విద్యాశాఖ సి.ఆర్.పి సిబ్బంధి పాల్గొనడం జరిగింది.

## చిన్నయ్య దొరకు వైసీపీలో ఆహ్వానం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మున్సిపల్ కౌన్సిలర్ చాంబర్ మాజీ అధ్యక్షులు, భారత్ మాతా సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. గౌరకపూడి చిన్నయ్యదొర ను పెద్దాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు పార్టీలో ఆహ్వానించారు. చిన్నయ్యదొర నుఇంచార్జి దొరబాబు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిన్నయ్యదొర ను పార్టీ లో కి రావాలని ఆహ్వానించగా ఆయన సుముఖత వ్యక్తం చేశారు. మరో రెండు రోజుల్లో తన అనుచరులతో కలిసి పార్టీలో చేరనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ సీనియర్ నాయకులు చిన్నయ్యదొర సేవలు పార్టీకి ఎంతో అవసరమన్నారు. ఆయన ప్రధానంగా మూడు విషయాలు తనను కోరినట్టు దొరబాబు చెప్పారు. సామర్లకోట పట్టణంలో మహిళా కళాశాల, డిగ్రీ కళాశాల, వృత్తి విద్యలకు సంభందించి ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చెయ్యాలని అది తన చిరకాల వాంచగా తెలిపారన్నారు. అయితే సామర్లకోట లో ఇప్పటికే ఇంటర్ మహిళా కళాశాల గత రెండేళ్లుగా కొనసాగుతుందన్నారు. అలాగే త్వరలో పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటునకు ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చారని అదికూడా నెరవేరుతుందన్నారు. ఇక ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు తాను కృషి చెయ్యనున్నట్టు చెప్పారు. కాగా ఈ సందర్భంగా చిన్నయ్య దొర మాట్లాడుతూ స్థానికుడైన దొరబాబు ఎమ్మెల్యే టికెట్ కోసం గత 20 సంవత్సరాలుగా ఎదురు చూస్తుండగా స్థానికుడైన ఆయనకు ఈ సారి టికెట్టు లభించినందున ఆయన ఆహ్వానం మేరకు పార్టీలో చేరేందుకు సముఖంగా ఉన్నట్టు చెప్పారు. తన కార్యకర్తలతో సమావేశమై పార్టీలో చేరికపై తేదీని ఖరారు చెయ్యనున్నట్టు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణ మూర్తి, మున్సిపల్ కో అప్షన్ సభ్యులు మన్యం చంద్రరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ లు ఉబా జాన్ మోజస్, నెక్కంటి సాయి ప్రసాద్, ఆవాల లక్ష్మీనారాయణ, పాగా సురేష్ కుమార్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## వేట్లపాలెం గ్రామంలో అన్నదానం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాలు ముగింపు పరిష్కరించుకునీ మహా అన్నదాన కార్యక్రమాన్ని సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కాకినాడ పార్లమెంట్ వైసిపి ఇన్చార్జ్ చలమలశెట్టి సునీల్, పెద్దాపురం నియోజవర్గ వైసిపి ఇన్చార్జ్ దవులూరి దొరబాబులు ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని సునీల్, దొరబాబులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ నేక్కంటి సాయి ప్రసాద్, ఆలయ కమిటీ సిబ్బంది వైసిపి నాయకులు పాల్గొన్నారు.


### నియోజకవర్గ వైసీపీ

### ఇంచార్జ్ దవులూరి దొరబాబు జోరుగా ప్రచారం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వైసీపీ ఇంచార్జ దలోధర్భవ్ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం పెద్దాపురం నియోజకవర్గంలో 40 సంవత్సరాల తరువాత స్థానికుడునైన తనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దాపురం నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని తనను ప్రజలు ఆశీర్వదించాలని కోరుతూ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు సామర్లకోట లో పలు ప్రాంతాల్లో. ఇంటింటా పర్యటించారు. పాత తాసీల్దార్ కార్యాలయం నుండి ప్రారంభమైన విజయ సంకల్ప యాత్ర చంద్రశేఖర స్వామి గుడి వీధి,పాత్రుల వీధి ప్రాంతాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా దారిపొడవునా మహిళలు పూల వర్షం కురిపిస్తూ హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా దొరబాబు ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### స్టేట్ బ్యాంక్ ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలి -సీపీఎం




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్దమని వాటి వివరాలు తక్షణమే కోర్టుకు, ఎలక్షన్ కమిషన్ కు ఇవ్వాలని అత్యున్నత నాయస్థానం తీర్పు ఇచ్చి 20 రోజుల లోపు వివరాలు ఇవ్వాలని చెప్పిన సమయం దాటినా కోర్టుకు స్టేట్ బ్యాంక్ నుండి వివరాలు ఇవ్వకపోగా జూన్ నెల వరకు గడువు అడగడాన్ని తప్పు పడుతూ సీపీఎం దేశ వ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ వద్ద నిరసనలు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా సామర్లకోట స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద సీపీఎం పట్టణ కమిటీ నిరసన తెలియచేసి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాదరావు మాట్లాడుతూ. స్టేట్ బ్యాంక్ ఎన్నికల బాండ్లు రాజ్యాంగవిరుద్దమని తక్షణమే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తులు ఇచ్చిన ఎన్నికల నిధులు తెలియకుండా ఉండడానికి బీజేపీ ఎన్నికల బాండ్లు విధానం తీసుకువచ్చిందని వాటిలో 90శాతం బీజేపీ ఖాతాలలోకి వెళ్ళాయని చెప్పారు సుప్రీం కోర్టు బాండ్లు తప్పుపడుతూ మార్చి 4లోపు సుప్రీం కోర్టుకు, మార్చి 13లోపు ఎన్నికల కమిషన్ కు వివరాలు ఇవ్వాలని తీర్పు చెప్పినప్పటికి స్టేట్ బ్యాంక్ ఇంకా వివరాలు ఇవ్వకుండా జూన్ వరకు గడువు అడగడం వెనుక ఎన్నికలు అయ్యేవరకు సాగదీసి తప్పించుకోవాలని దురుద్దేశం ఉందని తక్షణమే ఎన్నికల బాండ్ల వివరాలు అందచేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎన్నికల బాండ్లు తీసుకోని ఏకైక రాజకీయ పార్టీ సీపీఎం పార్టీ మాత్రమే నని చెప్పారు. ఈ కార్యక్రమం లో సీపీఎం శాఖ కార్యదర్శి బాలం శ్రీనివాస్, విప్పర్తి కొండలరావు, కోనా శివకుమార్, తుంపాల శ్రీను, కరణం ఏడుకొండలు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## నన్నయలో కుసుమ ధర్మన్న 125వ జయంతోత్సవం



**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ మరియు కుసుమ ధర్మన్న కళాపీఠం హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన నన్నయ విశ్వవిద్యాలయంలో మహాకవి కుసుమ ధర్మన్న 125వ జయంతోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలియజేసారు. సోమవారం దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన ఆదికవి నన్నయ యూనివర్సిటీ సెమినార్ హాల్ లో విశ్వవిద్యాలయ తెలుగుశాఖ నిర్వహణలో తెలుగు జాతీయ సదస్సు, కవి సమ్మేళనం మరియు కుసుమ ధర్మన్న సాహితీ పురస్కారాలు అందిస్తారని అన్నారు. జాతీయ సదస్సులో భాగంగా 30 మంది అధ్యాపకులు పరిశోధకులు పత్ర సమర్పణ చేయనున్నారని, కుసుమ ధర్మన్న సాహితీ ప్రస్థానం సామాజిక సేవ అనే అంశంపై 53 మంది కవులు కవితా గానం చేస్తారన్నారు. ఈ సభలో కుసుమ ధర్మన్న కళాపీఠం వారిచే సాహితీసేవ పురస్కారాలు అందిస్తారని తెలియజేసారు. ఈ సదస్సుకు అతిథులుగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి, కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యకురాలు డా.రాధకుసుమ, మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖాధిపతి ఆచార్య విస్తాలి శంకర్, ఆంధ్రవిశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డా.బూసి వెంకటస్వామి, వి.ఎస్.ఎం. కళాశాల తెలుగు శాఖాధిపతి డా.ర్యాలి శ్రీనివాసు, కందుకూరి వీరేశలింగం కళాశాల తెలుగు శాఖాధిపతి డా.పి.వి.బి.సంజీవరావు హాజరై ఉపన్యసిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు కన్వీనర్ గా తెలుగుశాఖ సహాయాచార్యులు డా.తరపట్ల సత్యనారాయణ వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, కన్వీనర్ డా.తరపట్ల సత్యనారాయణ, తెలుగుశాఖ కోర్సు కోఆర్డినేటర్ డా.కె.వి.ఎన్.డి.వరప్రసాద్, అధ్యాపకులు డా.తలారి వాసు, డా.డి.లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### -హామీ ఇచ్చిన హెూంశాఖ మంత్రి వనిత



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు రాష్ట్ర హెూం శాఖ మంత్రి, గోపాలపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తానేటివనితను కోరారు. సోమవారం గోపాలపురంలో మంత్రి వనితను కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఒప్పంద అధ్యాపకులు మంత్రి వనితతో మాట్లాడుతూ తాము గత రెండున్నర దశాబ్దాలుగా ప్రభుత్వ కళాశాలలో ఒప్పంద అధ్యాపకులుగా పనిచేస్తున్నామని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో వడుదుడుకులను ఎదుర్కొంటూ చాలిచాలని జీతంతో కాలం గడుపుతూ ఉన్నామని అన్నారు. అయితే తమ సమస్యలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించారని అన్నారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న ఒప్పంద అధ్యాపకులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారు. హామీల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖలో కొంతమందిని రెగ్యులర్ చేస్తున్నారు. అయితే విద్యాశాఖలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల విషయంలో మాత్రం జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి జీ.వో వచ్చి నెలలు గడుస్తున్న రెగ్యులరేషన్ కు సంబంధించిన ప్రక్రియ మాత్రం ముందుకు వెళ్లడం లేదని మంత్రి వద్ద వాపోయారు. అధికారులకు తమకు సంబంధించిన వ్యక్తిగత వివరాలు అన్ని అందజేసినప్పటికీ వివిధ కారణాలతో ఒప్పంద అధ్యాపకులను పర్మినెంట్ చేయడానికి ఆటంకం కల్పిస్తున్నారని ఆవేదనం వ్యక్తం చేశారు. ఈ సమస్యను సీఎం జగన్మోహన్ రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన మంత్రి వనిత సీఎం జగన్మోహన్ రెడ్డి తో పాటు విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికితీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒప్పంద అధ్యాపకులు పాతూరి శ్రీదేవి,నీలి సత్యనారాయణ, పాముల.తిరుపతయ్య, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా 8వ స్థానంలో పిఠాపురం ఎల్ఐసి బ్రాంచ్

### -జోన్‌లో 5వ స్థానం, డివిజన్లో మొదటి స్థానం కైవసం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఎల్ఐసి పాలసీలు అమ్మడంలో పిఠాపురం ఎల్ఐసి బ్రాంచ్ ఆల్ ఇండియాలో ఎనిమిదో ర్యాంకు సాధించింది. జోన్లో ఐదో స్థానం సాధించగా రాజమండ్రి డివిజన్లో మొదటి స్థానం కైవసం చేసుకుంది. భారతదేశంలో 2045 ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయాలు ఉండగా పిఠాపురం ఎల్ఐసి బ్రాంచ్ ఎనిమిదో స్థానం కైవసం చేసుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందని బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ అన్నారు. పిఠాపురం బ్రాంచ్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన ఏజెంట్స్ వ్యాపార పోటీలో స్టార్ మహిళ కాంపిటీషన్లో 34 మంది ఎంపికైన విజేతల కుటుంబ సభ్యుల మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో పిఠాపురం బ్రాంచ్ మొదటి స్థానం లో నిలిచిందని 314 బ్రాంచీలు కలిగిన జోన్లో 5 వ ర్యాంకు సాధించినట్లు రాజమండ్రి డివిజన్లో మొదటి స్థానం కైవసం చేసుకున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం బ్రాంచ్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీ ప్రతి ఒక్క వ్యక్తి తప్పనిసరిగా తీసుకోవాలని తద్వారా కుటుంబానికి రక్షణతో పాటు, ఆర్థిక భరోసా కల్పించాలని సూచించారు. పిఠాపురం బ్రాంచ్లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఏజెంట్ మిత్రుడు కష్టపడి పాలసీదారులను ఒప్పించి మెప్పించి పాలసీలు అమ్మడం మంచి విషయం అన్నారు. స్టాఫ్ యూనియన్ అధ్యక్షులు కర్నేడి ఏడుకొండలు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పిఠాపురం బ్రాంచ్ పేరు ప్రఖ్యాతలు పొందడం పట్టణానికే మంచి గుర్తింపు అన్నారు .ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు లోకారెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ రాజమండ్రి డివిజన్లోనే కాకుండా సౌత్ సెంట్రల్ జోన్ ఆల్ ఇండియాలో మంచి గుర్తింపు పొందిన బ్రాంచ్ గా పిఠాపురం ఉండడం మనకెంతో గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఇనిల్ కుమార్, డెవలప్మెంట్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్ బాబు, కార్యదర్శి ప్రవల్లిక, స్టాఫ్ యూనియన్ నాయకులు రామరాజు, డి. నాగేశ్వరరావు, క్లాస్ వన్ ఆఫీసర్లు సుబ్రమణ్యం, మూర్తి ,వర్ధిని తదితర ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.

## గడప గడపకు సంక్షేమ పత్రాలు పంపిణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని స్థానిక 25వ వార్డు కౌన్సిలర్ బొబ్బిలి వీరవెంకట దుర్గా హరిబాబు ఆధ్వర్యంలో సోమవారం వార్డులోని ప్రజలకు సంక్షేమ పత్రాల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ బొబ్బిలి వీరవెంకట దుర్గా హరిబాబు మాట్లాడుతూ వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌ల ఆశీస్సులతో వార్డులో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికలలో మళ్ళీ వైసిపి ప్రభుత్వాని ఆశీర్వదించి, రెండవసారి సిఎంగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం వార్డులో తిరుగుతూ వలంటీర్ల ద్వారా 57 నెలలలో ప్రతీ ఇంటికి ప్రభుత్వం అందజేసిన సంక్షేమం బ్రోచర్‌లను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలంటీర్లు బొబ్బిలి నాగేంద్ర, అప్పారావు, కుమారి, ఎస్.కె.కరీంబాషా, అర్జున్, శివ, జ్యోతి, ఉమాదేవి, పావని, శ్రీదేవి, దేవి, అంజని, సరిత, తదితరులు పాల్గొన్నారు.

### వందే భారత్ 2 ట్రైన్‌ను సద్వినియోగం చేసుకోండి

### -స్టేషన్ మేనేజర్ రమేష్



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన మరో వందే భారత్ ట్రైన్ ను ప్రజలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సామర్లకోట స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సామర్లకోటలో ప్రారంభోత్సవవేడుకలు నిర్వహిస్తామ న్నారు. మార్చి 12న ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని తెలిపారు. 13 తేది నుండి యథావిధిగా వందే భారత్ రెండో ట్రైన్ కొనసాగుతుందన్నారు.

### రేపు రాబోయే టీడీపీ, జనసేన,

### బిజెపి సంకీర్ణ ప్రభుత్వంలో పేదవాడికి కడుపునిండా భోజనం

### -రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదవారికి ఉచిత భోజనం అందిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ సోమవారం కిర్లంపూడి మండలం పాలెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఆళ్ల అప్పారావు, పాలెం మాజీ సర్పంచ్ కీర్తిశేషులు ఆళ్ల నూకరాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆళ్ల రవి కిషోర్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ రద్దుచేసి పేదల నోటి కాడ అన్నం లాక్కున్న జగన్ రెడ్డికి పేదలను మళ్ళీ ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని సిద్ధం సభలంటూ 600 కోట్ల రూపాయల ఖర్చు చేసిన ఈ జగన్ రెడ్డి ఆ డబ్బులతో ఐదు సంవత్సరాలు పేదలకు ఉచితంగా భోజనం పెట్టచ్చని నెహ్రూ అన్నారు. రేపు రాబోయే టిడిపి, జనసేన, బిజెపి సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ పేదలకు కడుపునిండా అన్నా క్యాంటీన్ల ద్వారా అన్నం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పాఠం శెట్టి మురళీకృష్ణ, కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు,అడబాల కొండబాబు, దాడి సుబ్బారావు, పాఠంశెట్టి పాపారావు, పోతుల సత్తిబాబు, బద్ది సురేష్, దేగల సత్తిబాబు, రాయి సాయి, యల్లమిల్లి సీఎం, తుమ్మల కిషోర్, కింగం రామకృష్ణ, మారిశెట్టి గంగ, చేలికాని హరిగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ స్పందనకు 10 అర్జీలు




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 10 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ జె. సీ తా రా మ రా వు తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ఎన్.దైవకుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివైఇఓ కార్యాలయం సిబ్బంది రాంబాబు, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, ఆర్డీఓ కార్యాలయ ఏఓ సుబ్రహ్మణ్యం, డిటి భానుకుమార్, దయానందరాజు, నారాయణ, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల కొరకు ఆర్టిఫిషియల్ అవయవాలు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మాజీ సైనికులు మరియు మాజీ సైనిక వితంతువులకు మరియు వారిపై ఆధారపడిన వారికి [illegible], విశాఖపట్టణం వారి ద్వారా జుజునూ కార్డులు కలిగి ఉండి అంగవైకల్యము కలిగిన మాజీ సైనికులకు మరియు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు [illegible] మొదలైన ఆర్టిఫిషియల్ అవయవాలు అమర్చుటకు అవకాశం కలదు. కావున పై మూడు జిల్లాలలో జుజునూ కార్డులు కలిగి ఉండి అంగవైకల్యము కలిగిన మాజీ సైనికులు మరియు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు తమ దగ్గరలో గల జుజునూ హాస్పిటల్ ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసినదిగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో కోరారు.

## ఎన్నికల బాండ్ల వివరాలు ఎస్‌బిఐ వెల్లడించాలి- సిపిఎం నిరసన




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించిన సుప్రీం కోర్టు ఆ బాండ్లు ఎవరెవరు కొన్నారు, ఎవరెవరికి ఇచ్చారు అనే అంశాలతో పూర్తి వివరాలతో మార్చ్6లోగా ఎన్నికల సంఘానికి నివేదించాలని, ఎన్నికల సంఘం మార్చ్ 13వ తేది నాటికి ప్రచురించాలని, ఈ ఏడాది ఫిబ్రవరి 14న ఆదేశించినా, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వివరాలను బయటపెట్టడానికి గడువు కావాలనడం దారుణమని, సిపిఎం నాయకులు సిరపురపు శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల బాండ్ల వివరాలు తక్షణం బయట పెట్టాలని, సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం పెద్దాపురం ఎస్‌బిఐ బ్రాంచ్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.సత్యనారాయణ, ఆర్.వీర్రాజు, కె.అప్పన్న, ఎన్.నరసింహమూర్తి, సిహెచ్.విశ్వనాథం, ఆర్.అరుణ్, క్రాంతికుమార్, జగదీష్, శివ, చింతల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమహావిష్ణువుకు ప్రీతికరం ఫాల్గుణం

**కాకినాడ,మేజర్‌న్యూస్:** ఫాల్గుణ మాసం శ్రీమహావిష్ణువుకు ప్రీతికరమైనదని అఖిలభారత జ్యోతిష సంస్థా సంఘ్ అధ్యక్షులు పుసులూరి సర్వేశ్వర ఫణిశర్మ తెలిపారు. ఫాల్గుణమాసంలో మొదటి పెన్నెండు రోజులు, అంటే శుక్లపక్షపాడ్యమి మొదలు ద్వాదశి వరకూ శ్రీమహావిష్ణువు పూజకు ఉత్కృష్టమైన రోజులు. ప్రతి రోజూ తెల్లవారు ఘామునే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకుని, శిరస్నానం చేసి సూర్యభగవానుడికి అర్ఘ్యం ఇచ్చిన అనంతరం, శ్రీమహావిష్ణువును షోడశోపచారాలు, అష్టోత్తరాలతో పూజించి, పాలను నైవేద్యంగా సమర్పించాలి. ఈ పన్నెండురోజుల్లో ఒకరోజుగానీ లేదంటే ద్వాదశి నాడుగానీ వస్త్రాలు, వివిధదాన్యాలను పండితులకు దానముగా ఇవ్వడం మంచిది. శక్తివున్నవారు ఏదైనా వైష్ణవాలయానికి ఆవును దానమివ్వడం విశేష ఫలితాలనిస్తుంది. పూర్ణిమనాడు పరమశివుడిని, శ్రీకృష్ణపరమాత్మను, మహాలక్ష్మినీ పూజించడంతో పాటూ "లింగపురాణం" ను దానముగా ఇవ్వడం మంచిది. అట్లే ఈనాటి సాయంత్రం శ్రీకృష్ణుడిని ఉయ్యాలలో వేసి ఊపవలెను. దీనిని డోలోత్సవం అని అంటారు. దీనినే కొన్ని ప్రాంతాలలో డోలాపూర్ణిమ అని అంటారు. నరాడోలాగతం దృష్ట్వా గోవిందం పురుషోత్తమం ఫాల్గున్యాం ప్రయతోభూత్వా గోవిందస్య పురంప్రజేత్ ఉయ్యాలలో అర్చింపబడిన పురుషోత్తముడైన గోవిందుని ఈ రోజున దర్శించిన భక్తులకు వైకుంఠప్రాప్తి కలుగుతుందని ధర్మశాస్త్రాలు ఘోషిస్తున్నాయి. ఈ రోజున రంగుపొడులను, రంగునీళ్ళను చల్లుకోవాలని చెప్పబడింది. ఈ రోజున ఉదయాన్నే నూనెతో తలంటిస్నానం చేసి 'చూత కుసుమ



భక్షణం' తప్పక చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ పూజ ప్రకారం, ఇంటిని శుభ్రం చేసి, ఇంటి ప్రాంగణంలో తెల్లనిగుడ్డను ఆసనంగా తూర్పుముఖంగా కూర్చుని, ఒక ముత్తైదువుచే వందన తిలకం, నీరాజనాన్ని పొంది చందనంతో కూడిన మామిడి పువ్వులను తినాలి. చూతమగ్ర్యం వసంతస్య మాకందకుసుమం తద సచందనం పిచామ్యద్య సర్వకామ్యార్థ సిద్ధయే అనే శ్లోకంతో మామిడిపూతను స్వీకరించాలి. అనంతరం రంగులను నృత్యగానాదులతో చల్లుకోవాలని చెప్పబడింది. అట్లే, హరిహరసుతుడు అయిన అయ్యప్పస్వామి వారు జన్మించిన దినం కూడా ఈనాడే కనుక వారిని పూజించడం విశేష ఫలితాలనిస్తుంది. ఫాల్గుణమాసంలో పూర్ణిమరోజున హోళీపండుగను నిర్వహిస్తుంటారు. ఈ పూర్ణిమ శక్తితో కూడినది. ఏ సంవత్సరమైనా పూర్ణిమ, ఉత్తరఫల్గుణి కలిసి వస్తే, ఆ రోజున మహాలక్ష్మిని షోడశోపచారాలతో ఆరాధించి, లక్ష్మీ అష్టోత్తర శతనామాలు, కనకధారా స్తోత్రాలను పారాయణం చేయడం మంచిది. హోళీరోజూన లక్ష్మీదేవిని ఆరాధిస్తే సమస్త శుభములు కలుగుతాయని పెద్దలవాక్కు. కొన్ని దక్షిణాది ఆలయాలలో ఫాల్గుణపూర్ణిమను చాలా గొప్పగా చేస్తారు. ఈ ఉత్సవం వెనుక ఒక కథ ఉంది. ఒకసారి పార్వతి తన ప్రభావం చేత శివుని కళ్ళు మూతపడేటట్లు చేసింది. శివుని కళ్ళు మూతపడినందు వల్ల జగమంతా అంధకారబంధురమైంది. శివుడు కోపగించుకోవడంతో, అలిగిన పార్వతీదేవి కాంచీపురానికి వచ్చి, తిరిగి శివుని అభిమానాన్ని పొందేందుకు ఒక మామిడి చెట్టు కింద కూర్చుని తపస్సు చేయడం ప్రారంభించింది. ఒకానొక పాల్గుణపూర్ణిమనాడు మామిడి చెట్టు కింద పార్వతీదేవి ప్రాయశ్చిత్త కర్మకాండను పూర్తిచేసింది. అప్పుడు సంతసించిన శివుడు పార్వతిని అనుగ్రహించాడు. అప్పటినుంచి కాంచీపురంలో ఫాల్గుణ పూర్ణిమ ఉత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవాన్ని చూసేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. ఫాల్గుణ మాసములో ఈ విధమైన పూజలను, దానాలను చేయడం వల్ల అనంతమైన పుణ్యఫలాలు లభిస్తాయని శాస్త్రవచనం.


## పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** మండలంలో పేరవరం, ఆత్రేయ పురం, ర్యాలీ సెంటర్లలో ఈనెల 18 నుండి జరగనున్న ఎస్.ఎస్.సి. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మండల విద్యాశాఖాధికారులు వరప్రసాద్, పాచ్చా సాహెబ్ లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ర్యాలీ సెంటర్ నుండి 201 మంది, ఎమ్.జి. ఎయిడెడ్ సెంటర్ నుండి 183 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరవరం సెంటర్ నుండి 156 మందితో మండలం మొత్తం మీద 540 మంది విద్యార్థులు రెగ్యులర్ పరీక్షలకు హాజరు కానున్నట్లు వారు తెలిపారు. వీరిలో మంది 259 మంది బాలురు, 281 మంది బాలికలు ఉన్నారు. కాగా గత ఎస్.ఎస్.సి. పరీక్షల్లో తప్పిన 30 మంది విద్యార్థులు కూడా సప్లిమెంటరీ పరీక్షలు రాయనున్నారని తెలిపారు.

## ముంపు మండలాల ప్రజలకు

## ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లు చేసింది శూన్యం

### - అప్పల స్వామి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ముంపు మండలాల ప్రజలకు ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి వలన ఒరిగింది ఏమి లేదు అని, ఏ మొఖం పెట్టుకొని వాహనయాత్ర పేరుతో ముంపు మండలాలు పర్యటిస్తున్నారు అని ఎటపాక టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అప్పల స్వామి (శ్రీను) ఎద్దేవా చేశారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ముంపు మండల ప్రజలను గాలికి వదిలేసి, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వాహనయాత్ర పేరుతో ప్రజల దగ్గరకు వెళితే ప్రజలు పిచ్చివాళ్ళు కాదన్నారు. ముఖ్యంగా గోదావరి వరదలకు ముంపు మండలాల ప్రజలకు ధన నష్టం, ఆస్థి నష్టం వాటిలిందని, ఆ సమయంలో ఆదుకోవాల్సిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కనీసం పరామర్శించడానికి కూడా రాలేదని, వీళ్ల ప్రజలను మోసం చేస్తున్నారని, అలాంటివారికి ఓటు అడిగే హక్కు లేదు అని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఇది వాహన యాత్ర కాదని, అరాచకాల యాత్ర అని ఆయన అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నో అరాచకాలు, అక్రమాలు, భూ కబ్జాలు, హత్యలు తప్పా అభివృద్ధి చేసింది లేదు అని, రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన తెలిపారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం బెంగళూర్ పట్టణం మరతహల్లి కి చెందిన అద్దంకి సతీష్, దుర్గా శ్యామల దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి చరిత్ర గురించి వివరించారు. ఛైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## వెంకన్న ఆలయంలో ఘనంగా కళాపకర్షణ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఈనెల 17న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో నూతన శిఖర ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. ఇందులో భాగంగా పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శిఖర కళాపకర్షణ కార్యక్రమంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహ వాచనము, సప్తకలశారాధన, నవకలశారాధన, మహాస్నపన మహా శాంతి హోమం, పూర్ణాహుతి, కళాపకర్షణ, నీరాజనం తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది ఉన్నారు.

## జనసైనికుల వద్దకు జ్యోతుల

## నెహ్రూ జనసేన, టిడిపి కార్యకర్తలు ఆత్మీయ కలయిక

### -జగ్గంపేట మండలంలో రెండు రోజులు ప్రతి గ్రామం పర్యటన



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ రెండు రోజులపాటు జగ్గంపేట నియోజకవర్గం జనసైనికులను ప్రత్యక్షంగా కలిసేందుకు కార్యాచరణ తెలియజేశారు. ఈనెల 13వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు మామిడాడ గ్రామంలో ప్రారంభించి ఉదయం 10 గంటలకు నరేంద్ర పట్నం, 10 30 నిమిషాలకు భావారం, 10: 45 నిమిషాలకు కాంద్రేగుల, 11 గంటలకు గొల్లలగుంట, 11:30 నిమిషములకు సగరు పేట, 12 గంటలకు గుర్రంపాలెం, 12 30 నిమిషములకు మర్రిపాక, ఒంటిగంటకు రామవరం గ్రామాల్లో టిడిపి, జనసేన నాయకులు ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని అదే రోజు మధ్యాహ్నం 4 గంటలకు గండేపల్లి మండల జడ్పిటిసి పరిమి మంగతాయారు బాబు వైసీపీకి రాజీనామా చేసి టిడిపిలో చేరిక రెండవ రోజు మార్చి 14వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు జగ్గంపేట టౌన్, 10:30 నిమిషాలకు సీతానగరం అనంతరం భోజన విరామం మధ్యాహ్నం 3 గంటలకు కాట్రావులపల్లి, 3 30 నిమిషాలకు జే కొత్తూరు, 4:30 నిమిషాలకు సీతారాంపురం , 5 గంటలకు రాజపూడి, 6 గంటలకు మన్యం వారి పాలెం, 6 30 నిమిషములకు గోవిందపురం 7:30 నిమిషములకు వెంగయమ్మపురం, 8: 30 నిమిషములకుమల్లి సాల గ్రామంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు ఆత్మీయ కలక నిర్వహిస్తున్నామని అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గంలోని ప్రతి మండలం గల ప్రతి గ్రామంలో కూడా ఈ కార్యక్రమం ఉంటుందని జ్యోతుల నెహ్రూ తెలియజేశారు.

# కాన్సర్‌కు గురైన బాలుడికి ఆర్ధిక సహాయం

### -గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవ సంస్థ




**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకునే గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవ సంస్థ ఈరోజు మరో పేద కుటుంబానికి విశ్వేశ్వరాయపురం గ్రామ సర్పంచ్ చెల్లుబోయిన హెలిన హరికృష్ణ గారి చేతుల మీదగా 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశామని సంస్థ అధ్యక్షులు కట్టా భాస్కర్ తెలియజేశారు కోనసీమ జిల్లా మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం గ్రామానికి చెందిన గెద్దాడ ధర్మ తేజ(5 సంవత్సరాలు) బాబుకి లంగ్ క్యాన్సర్ కి గురికావడంతో ట్రీట్మెంట్ నిమిత్తం ఇబ్బంది పడుతున్నారని ఆ సంస్థ సభ్యులు కట్టా భాస్కర్ కి తెలియజేయడంతో గ్రూప్ సభ్యులతో చర్చించి 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ అకౌంటెంట్ గుబ్బల శ్రీనివాస్ , గుబ్బల సత్యనారాయణ మూర్తి, చెల్లుబోయిన బుచ్చయ్య, మాస్టర్ గెద్దాడ దొరబాబు, మాజీ ఎంపీటీసీ ఏసుబాబు, కుక్కల రాము, దొంగ శ్రీనుబాబు, చెల్లుబోయిన సుబ్రహ్మణ్యం, కట్టా శ్రీనివాస్, కోట నాగరాజు, బైరిశెట్టి వెంకటరమణ, కడలి రాంబాబు, మరియు గ్రూప్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ రక్షణకై అధ్యాత్మిక రధయాత్ర



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : హిందూ ధర్మ రక్షణ కొరకు హిందూధర్మ ప్రచారంలో భాగంగా ఫిబ్రవరి 29న ప్రారంభించిన రథయాత్ర సోమవారం రంపచోడవరం చేరుకోవడం జరిగింది. ఏ.ఎస్.ఆర్. జిల్లా రంపచోడవరంలో మహా శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా శివాలయంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామివారికి ఆలయ అర్చకులు లింగాల సీతారామాంజనేయ శర్మ, వేద పండితులు దొంతుకుర్తి వినయ్ సాయి శర్మ ప్రత్యేక పూజలు, సహస్ర లింగార్చనలు, పుష్పోధకం (జలంతో) అభిషేకం జరిపించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆడపడుచులు పురవీధుల్లో పుష్పోధకం నింపిన కలశాలతో శోభాయాత్ర చేసారు. ఏలేశ్వరం గ్రామానికి చెందిన పండూరి నర్సింహమూర్తి సిద్ధాంతి తన సహాయ ప్రచారకర్తలు అడపా తాతయ్య, శుంఖాబత్తుల రాముతో కలిసి హిందూ ధర్మ రక్షణ కొరకు హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా రథయాత్ర ఫిబ్రవరి 29న ప్రారంభించి సోమవారం రంపచోడవరం రావడం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో వారితో పాటు అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యురాలు కారుకోడి పూజ, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి, ధర్మ ప్రచార సేవా భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఎస్.ఎస్.ఎఫ్ డివిజనల్ కన్వీనర్ గుడ్ల అంక శ్రీనివాసరెడ్డి, స్థానిక భక్తులు, గ్రామస్థులు, భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

## కానూరులో ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా దళితుల ఆత్మీయ సమ్మేళనం



**పెరవలి, మేజర్ న్యూస్ :** దళితుల ఆకలి తీర్చే జగన్ కావాలో.. మోసం చేసే చంద్రబాబు కావాలో ప్రజలంతా ఆలోచించాలి. దళితులను చంద్రబాబు అణిచివేస్తే.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేయి పట్టుకుని అభివృద్ధి వైపు నడిపించారని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. పెరవలి మండలం కానూరు గ్రామంలో మార్చిపదోతేదీఆదివారంరాత్రిఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో నిడదవోలు నియోజకవర్గ దళితుల ఆత్మీయ సమ్మేళనం బహిరంగ సభనునిర్వహించారు. పెరవలి మండలంలోని వివిధ గ్రామాల నుండి నిడదవోలు నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుంచి దళితులు భారీగా తరలివచ్చి జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. సీఎం వైఎస్ జగన్ అమలుచేసిన నవరత్నాల పథకాలు దళితుల ఇంటా వెలుగులు నింపాయన్నారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు ఎంతో మేలు జరిగిందనేది ఇక్కడకు వచ్చిన జనాలే సాక్ష్యమన్నారు. మీ ఇంటికి మేలు జరిగిందంటేనే నాకు ఓటేయండి.. లేదంటే వద్దని ధైర్యంగా చెప్పిన నాయకుడు వైఎస్ జగన్ అని అన్నారు. మండలి ఛైర్మన్, హోంమంత్రి, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యుల్లోనూ దళితులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఏసంక్షేమ పథకం తీసుకున్న లబ్ధిదారుల్లో 80 శాతం ఎస్సీలకు అందుతున్నాయని చెప్పారు. ఎస్సీ కులంలో ఎవరైనా పుట్టలనుకుంటారా.. అని అవమానించి వ్యక్తి చంద్రబాబు అన్నారు. బాబు ఎస్సీలకు రావాల్సిన రాజ్యాంగబద్ధ హక్కులన్నీ కాలరాశారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం వార్ వన్ సైడ్ అవుతుందని ధీమా వ్యక్తం చయేశారు. 175 స్థానాల్లో అన్ని వర్గాల ప్రజల అండతో వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపడలాడుతుందన్నారు. దళితుల ఆకలి తీర్చే జగన్ కావాలో.. మోసం చేసే చంద్రబాబు కావాలో ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర హోమ్ మినిస్టర్ తానేటి వనితరాజమండ్రి పార్లమెంటు అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయెల్,గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ,రాష్ట్ర ఎస్సీ కమిషన్ నెంబర్ కట్టే పోగు బసవరాజు ,ఈస్ట్ గోదావరి జిల్లా జోనల్ ఇంచార్జ్ ఏడుకొండలు ,ప్రముఖ అంబేద్కర్ వాది నేతల నాని కానూరు సర్పంచ్ భావన మధుపూర్ణ చందు నడిపల్లి సర్పంచ్ బిరా సత్యవేణి రాజు నీడదవోలు మండలం జడ్పీటీసీ,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు, జిల్లా సమైక్య అధ్యక్షురాలు, నిడదవోలు నియోజకవర్గానికి చెందిన మూడు మండలాలు,మరియు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు, పట్టణ మునిసిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు,వార్డ్ మెంబర్స్, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఏజెన్సీలో గిరిజన ఉద్యోగులనే నియమించాలి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న గిరిజనేతర కాంట్రాక్టు ఉపాధ్యాయులను, ఆరోగ్య శాఖలో ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగులుగా మైదాన ప్రాంతాల్లో నియమించి, ఏజెన్సీ ప్రాంతంలోని ఖాళీ పోస్టులను గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని భారత్ ఆదివాసీ పార్టీ డిమాండ్ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటీడీఏ గ్రీవెన్స్ కార్యక్రమంలో ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గిరిజనేతర కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను, ఆరోగ్య శాఖలో ఉద్యోగులను మైదాన ప్రాంతాల్లో రెగ్యులర్ ఉద్యోగులుగా నియమించాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు, హక్కులు పటిష్టంగా అమలు చేయాలని, జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు, రాస్తారోకోలు, బందులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చాప కింద నీరులా ఏజెన్సీ ప్రాంత చట్టాలకు, హక్కులకు, నిబంధనలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా గిరిజనేతర ఉద్యోగులను షెడ్యూల్డ్ (ఏజెన్సీ) ప్రాంతంలో రెగ్యులర్ ఉద్యోగులుగా నియమించేందుకు చర్యలు తీసుకుందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి గిరిజనేతర కాంట్రాక్టు ఉపాధ్యాయులను, ఆరోగ్య శాఖలో ఉద్యోగులను మైదాన ప్రాంతాలలో రెగ్యులర్ ఉద్యోగులుగా నియమించి, గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారం రామన్న దొర, యం.రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సులో కిట్స్ విద్యార్థులకు అవార్డులు

### - ఛైర్మన్ శ్రీనివాసరావు - విద్యార్థులకు అభినందనలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం పరిధిలో ఉన్న కిట్స్ మహిళా ఫార్మసి కళాశాల విద్యార్థులు విజయవాడలోని విజయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ సైన్సెస్‌లో ఇటీవల జరిగిన 18వ ఇండో- మలేషియా రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో "ఫార్మాస్యూటికల్ సైన్సెస్ యొక్క ప్రపంచ సవాళ్ళు మరియు భవిష్యత్ దృక్కోణాలు" అనే అంశంపై కిట్స్ మహిళా ఫార్మాసి విద్యార్థులకు రెండవ మరియు మూడవ బహుమతులు సాధించినట్లు మహిళా ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డా.గుడిపాటి మధు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పెదకాపు, విద్యార్థులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### - ఐటీడీఏ గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** వివిధ సమస్యలపై ఐటీడీఏ గ్రీవెన్స్ లో వచ్చిన వినతులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ ఆదేశించారు. రంపచోడవరం ఐటీడీఏ సమావేశం హాలులో వివిధ శాఖల అధికారులతో స్పందన కార్యక్రమాన్ని సోమవారం రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్, ఐటీడీఏ ఏపీవో జనరల్ సి.హెచ్. శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈవారం వివిధ సమస్యలపై 27 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. రంపచోడవరం మండలం ఐ.పోలవరం నుండి జాతీయ రహదారి ఎన్.హెచ్.516 లో నిర్మాణంలో బి.వెలమలకోట రోడ్డుకు ఇరువైపులా ఇళ్లు, భూములు కోల్పోయిన బాధితులకు వెంటనే నష్ట పరిహారం మంజూరు చేయాలని వంతల అచ్చాయమ్మ, ధర్మరాజు తో పాటు 50 మంది బాధితులు ఫిర్యాదు చేశారు. మారేడుమిల్లి మండలం చట్లవాడ గ్రామంలో గత నెల రోజుల నుండి ఫైబర్ నెట్ పనిచేయడం లేదని, వెంటనే మరమ్మత్తులు చేయించి ఫైబర్ నెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని బత్తుల ప్రతాప్ సింగ్, పల్లాల రమేష్ రెడ్డి దరఖాస్తు సమర్పించారు. దేవీపట్నం మండలం కంబలంపాలెం గ్రామంలో సర్వే నెంబర్ 56/1లో 1.1/2 భూ సమస్య పరిష్కరించాలని ముర్రం బాపన్నదొర దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం ఉప్పరిగోతులు గ్రామంలోని పోర్లబండ వీధిలో ఆరు కుటుంబాల ప్రజలకు కరెంట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని వంతల ముకుంద, వంతల చంద్రరావు దరఖాస్తు సమర్పించారు. అడ్డతీగల మండలం భీముడు పాకలు గ్రామంలోని సర్వేనెంబర్ 62 /1సి లో భూ సమస్య పరిష్కరించాలని ఒమ్మంగి కాంతమ్మ దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 12051 మంది విద్యార్థులు

### -డిఈవో బ్రహ్మాజీ రావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలు కు 12051మంది విద్యార్థులు హాజరై పరీక్షలు వ్రాయనున్నట్లు జిల్లా విద్యా శాఖదికారి బ్రహ్మజీరావు తెలిపారు. సోమవారం స్థానిక ఎం ఈ వో కార్యాలయం లో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్బంగా అయన స్థానిక విలేకరుల తో మాట్లాడు తూ రెగ్యులర్ విద్యార్థులు 10986, ప్రైవేట్ విద్యార్థులు 1066మంది పరీక్షలు వ్రాయనున్నట్లు డి ఈ వో తెలిపారు.ఈ నెల 18నుండి 30వరకు పరీక్షలు వుంటాయన్నారు. రంపచోడవరండివిజన్ లో 3, పాడేరు డివిజన్ లో 3సమస్యాత్మక కేంద్రాలు ఉన్నట్లు గుర్తించామని అక్కడ సిటింగ్ స్క్వాడ్ ని నియమించడం జరిగిందన్నారు. ఉదయం 8.50నిముషాలు కే విద్యార్థులు హాజరు కావాలని తప్పనిసరిపరిస్థితుల్లో అరగంట ఆలస్యమైన అనుమతించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు అవగాహన కోసం ముందుగా పరీక్ష కేంద్రాలు చూసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సు లో విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఉచితం గా ప్రయాణించవచ్చని డి ఈ వో తెలిపారు. ఎం ఈ వో ఎల్ రాంబాబు, సి ఆర్ పి లు, కార్యాలయం సిబ్బంది వున్నారు.

## మున్సిపల్ కార్మికులకు పండగ సెలవు పూర్తిగా అమలు చేయాలి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మున్సిపాల్టీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పండగ సెలవులు పూర్తి రోజులు అమలు చేయాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను ఎపి మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్రే రాజేష్, రమణ, బుజ్జి, శ్రీను, రొంగల సురేష్, సిఐటియు నాయకులు క్రాంతికుమార్, చింతల సత్యనారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్‌పై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్







**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం ఉదయం విసి కాన్ఫరెన్స్ హాలు నందు ఆన్‌లైన్ డిస్టెన్స్ లెర్నింగ్ (ఓడిఎల్) డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఎన్ఏడి డిజిలాకర్, డిజిటల్ ఇండియా కార్పొరేషన్, మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారి సహకారంతో రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (క్యూఏసి) ప్రతినిధులకు అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబిసి) విధానాలు, ప్రక్రియలు మరియు సమ్మతి అనే అంశంపై ఒకరోజు రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాప్‌నకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ మరియు క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ డైరెక్టర్ ప్రొ.కె.రామ్మోహన్‌రావు విచ్చేయగా గౌరవ అతిథులుగా ఉపకులపతిప్రొ.జివిఆర్.ప్రసాదరాజు,రెక్టార్ ప్రొ.కె.వి. రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలతలు హాజరు కాగా ఓడిఎల్ డైరెక్టర్ ప్రొ. కెవిఎస్‌జి.మురళీకృష్ణ కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.ఈ నేపథ్యంలో ముఖ్యఅతిథి ప్రొ.కె.రామ్మోహన్‌రావు నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబిసి) దేశంలోని ఉన్నత విద్యా సంస్థలలో ఒక కోర్సులో తగిన క్రెడిట్ ట్రాన్స్‌ఫర్ మెకానిజంతో చదువుకునేందుకు మరియు విద్యార్థులు సులభతరంగా విద్యనభ్యసించేందుకు ఉద్దేశించబడిందన్నారు. ఏబిసి ద్వారా డిగ్రీ లేదా డిప్లమో, పిజి డిప్లమో కోర్సులు పూర్తి చేయడానికి వీలు కలుగుతుందన్నారు. ఏబిసిను అనుసరిస్తున్న విద్యాసంస్థలు అందించే క్రెడిట్‌లను విద్యార్థుల ఖాతాల్లో డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్(ఏబిసి) ద్వారా క్రెడిట్‌ల సమగ్రతను ఉంచడానికి మరియు నిర్వహించడానికివిద్యాసంస్థలకు అనుమతిస్తుందన్నారు.అదేవిధంగా విద్యార్థి క్రెడిట్‌ల యొక్క ప్రామాణికతను గోప్యంగా ఉంచడంతో పాటు డిజిటల్ మోడ్ ద్వారా సులభంగా క్రెడిట్‌లను బదిలీ చేసుకోవచ్చునన్నారు.అనంతరం మధ్యాహ్నం అలూమ్ని ఆడిటోరియం నందు జెఎన్‌టియుకె పరిధిలోని స్వయం ప్రతిపత్తి కళాశాలలకు చెందిన క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ అధికారులకు అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబిసి)పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భాగంగా డిజిటల్ ఇండియా కార్పొరేషన్ నేషనల్ కో-ఆర్డినేటర్ గౌరవ్ ఖారే, రీజనల్ కో-ఆర్డినేటర్ రవి పాండేలు అకడమిక్‌బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబిసి) విధానాలు, ప్రక్రియలు మరియు సమ్మతితదితర అంశాలపై అవగాహన కలిగించారు. విద్యార్థులు అందరికీ ఏబిసి ఐడిలను రూపొందించడంతో పాటు 2020-2021 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఈనెల 31వ తేదీలోగా గ్రేడ్ షీట్‌లను ప్రచురిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ అకడమిక్ ఆఫీసర్ ప్రొ.ఎస్.చంద్రమోహన్ రెడ్డి సదస్సుకు వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, రాష్ట్రంలోని పలు యూనివర్శిటీల నుండి 70మంది ప్రతినిధులు, స్వయంప్రతిపత్తి కళాశాలల నుండి 240 మంది ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కోనపాపపేట అరవిందో ఫ్యాక్టరీ, ఓఎన్జీసీ పై పైపులైన్లకు వ్యతిరేకంగా పోరాడుతున్న మత్స్యకారులు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసు రావు మాట్లాడుతూ నేడు రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంతం నుండి మత్స్యకారుల తరిమేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అందులో భాగంగా కాకినాడ జిల్లాలో కోనపాపపేట గ్రామంలో అరవిందో ఫార్మా కంపెనీ, కాకినాడ నగరానికి ఆనుకుని ఉన్న ఎటిమోగ ఓఎన్జీసీ చమురు బావి కంపెనీ పైపులైన్లు వెయ్యడం వల్ల సముద్రంలో వేటాడ్డానికి అవకాశం లేకుండా వలలు చిరిగిపోయి, గుంతలు ఏర్పడడం వలన ప్రమాదాలకు గురవుతున్నారని, సముద్రం వేట చేసినా చేపలు పడకపోవడం వల్ల మత్స్యకారులు ఆర్థికంగా నష్టపోతున్నారని, వారికి తక్షణమే నష్టపరిహారం గ్యారంటీ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం విషతుల్య ఫార్మా కంపెనీలకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఫిషరీస్ డిపార్ట్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ తదితర డిపార్ట్మెంట్లు స్థానిక పంచాయతీ తీర్మానాలు లేదా పబ్లిక్ ఇరింగ్ తీర్మానాలు లేకుండానే యదేచ్ఛగా పర్మిషన్ ఇవ్వడం వల్ల మత్స్య ఉపాధికి భంగం కలిగేటట్లు వ్యవహరిస్తున్నాయని, తీవ్ర అన్యాయం చేస్తున్నాయని, ఫార్మా కంపెనీ వెదజల్లే విషరసాయన వ్యర్థాలను సముద్రంలో విడుదల చేస్తున్నాయని, సముద్ర సంపదను నాశనం చేసి మత్స్య వృత్తికి తీవ్ర నష్టము కలగజేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రోజుల నుండి మత్స్యకారులు అరవిందో, ఓఎన్జీఈసీ కంపెనీలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ప్రభుత్వం కనీస స్పందన కూడా లేకపోవడం చాలా బాధాకరమని, మత్స్యకారులకు అన్యాయం జరుగుతున్న పాలక, ప్రతిపక్ష నేతలు వ్యవహరిస్తున్న తీరు చాలా హాస్యాస్పదంగా ఉందని నిజంగా చిత్తశుద్ధి ఉంటే మత్స్యకారుల పోరాటాలలో పాల్గొని సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి చంద్రశేఖర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.హెచ్. రమణి, వైదాని శివ, మల్లాడి రామకృష్ణ, ఓలేటి మహేష్, ఎం.శివకుమార్, జి భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఉపాధి కూలీ మృతి

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి గ్రామానికి చెందిన ఉపాధి కూలీ అయినవిల్లి అప్పారావు(62) కాకినాడ జిజిహెచ్ లో వైద్యం పొందుతూమృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అప్పారావు సోమవారం ఉదయం ఉపాధి కూలి కి వెళ్లి చీడిపల్లి వారి చెరువు పనులు చేస్తుండగా లోబిపి తో కుప్పకూలి పడిపోవడంతో స్థానిక పి హెచ్ సి కి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందించి కాకినాడ జిజిహెచ్‌కు రిఫరల్ చేశారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయుడు శ్యామ్ కుమార్ మృతి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మండలంలోని లొల్ల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేయుచున్న వంగపండు శ్యామ్ కుమార్ సోమవారం కామెర్ల వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరి స్వస్థలం రాజమండ్రి. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ఎంఈఓ లు వర ప్రసాద్‌రావు, పాచ్చా సాహెబ్ యుటిఎఫ్ సభ్యులు మండలశాఖ పక్షాన ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు.

## వెంకన్న ఆలయంలో తాత్కాలిక సిబ్బందిపై వేటు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శనివారం విధులు సక్రమంగా నిర్వహించడం లేదని సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయంపై ఆలయ తాత్కాలిక సిబ్బందిగా పనిచేయుచున్న మెర్ల సాయిబాబుపై డిప్యూటీ కమీషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్ వివరణ తీసుకొని సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

## వెలిచేరు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

### - పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు సత్యానందరవు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని వెలిచేరు గ్రామ శివారు ఊదలమ్మ గౌడగూడెం నందు జరిగిన బాబు ష్యూరిటీ భవిషత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు పాల్గొని గ్రామంలో ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో అధిక ధరలు, పన్నుల పోటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ సూపర్ సిక్స్ పథకాలు ఆదుకుంటాయని వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం,జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని అనంతరం గ్రామాన్ని అన్ని వసతులతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 50 ఏళ్ళకే బీసీలకు 4 వేల పెన్షన్ వస్తుందని, బీసీ డిక్లరేషన్ ద్వారా, రక్షణ చట్టం ద్వారా బీసీల అన్నివిధాలుగా ఆదుకొంటామని, రాజకీయ రంగంలో ముందుండేలా భాధ్యత తీసుకొంటామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో మెర్లపాలెం సర్పంచ్ మెర్ల రామచంద్రమూర్తి వెలిచేరు గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## స్పందన దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా..జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య, డీఆర్వో డి.తిప్పేనాయక్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, సెట్రాజ్ సీఈవో, డీపీవో కె.భారతి సౌజన్యలతో కలిసి జిల్లాల నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి సావధానంగా సమస్యలు విని అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను సత్వరం పరిష్కారించవలసిందిగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 352 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబందిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలనన్నారు. రీ ఓపెన్ అయ్యే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా, జనసేన వేధింపులతోనే గీతాంజలి ఆత్మహత్య

### - జమ్మలమడక నాగమణి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** రాజకీయ స్వలాభం కోసం తెలుగుదేశం, జనసేన పార్టీలు వేధింపులకు గురిచేయడంతో ఓ మహిళ ప్రాణాలను పొట్టన పెట్టుకున్నాయంటూ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్, ఉభయ గోదావరి జిల్లాల వైకాపా మహిళా విభాగ జోనల్ ఇన్చార్జ్ జమ్మలమడక నాగమణి ఆగ్రహం వ్యక్తం చేసారు. తెనాలిలో టిడిపి, జనసేన పార్టీలు చేసిన దుష్ప్రచారానికి బలైన మహిళ గీతాంజలి ఆత్మహత్య ఉధంతంపై తీవ్రంగా స్పందించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన జగనన్న కాలనీ ఇంటి స్థలం గురించి మాట్లాడిన మహిళను మానసికంగా హింసించి ఆమె చావుకు యమపాశంగా మారాయి. జగనన్న ఇల్లు ఇచ్చాడని సంతోషంగా చెప్పిన గీతాంజలిదేవి అనే మహిళ టిడిపి, జనసేన మితిమీరిన ట్రోలింగ్ కారణంగా మానసిక వేదనతో ఆత్మహత్య చేసుకునే స్థాయికి తీసుకొచ్చారు.తెనాలి పట్టణానికి చెందిన గుల్టి గీతాంజలిదేవి (29) ఇస్లాంపేటలో గృహిణిగా నివశిస్తుంది. భర్త బాలచంద్ర బంగారం పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వీరికి పెద్ద కుమార్తె రిషిత నాల్గవ తరగతి చదువుచ ఉండగా చిన్న కుమార్తె రిషిక ఒకటో తరగతి చదువుతోంది. వీరి పెద్ద కుమార్తె రిషితకు నాలుగుసార్లు అమ్మఒడి, ఇటీవలె జగనన్న కాలనీలో ఇంటి స్థలం వచ్చింది. ఈ సందర్భాన్ని సోషల్ మీడియాలో చూసిన టిడిపి, జనసేనలు ఆమెను సోషల్ మీడియా వేదికగా వేధింపులకు గురిచేసారు. గీతాంజలి మాట్లాడిన మాటలను టిడిపి, జనసేన శ్రేణులు ఆమెను వక్రీకరించి సోషల్ మీడియాలో పెట్టడంతో భరించలేని ఆమె ఆత్మహత్యకు పాల్పడి కుటుంబాన్ని ఒంటరి చేసి తిరిగిరాని లోకాలకు తరలిపోయింది. సామాన్యులపై దూషణలకు దిగే సోషల్ మాఫియాలను కోట్లు వెచ్చించి పెంచి పోషిస్తున్న తెలుగుదేశం, జనసేన మాఫియాను ఈ రాష్ట్రం నుంచి తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్న మైందంటూ జమ్మలమడక నిప్పులు చెరిగారు.

## మౌలిక సదుపాయాలకు కల్పనకు అత్యంత ప్రాధాన్యత

### - మంత్రి విశ్వరూప్






**అమలాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పనకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి నిధులు కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. సోమవారం స్థానిక మండలపరిధిలో పలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. తొలుత కూనవరం గ్రామంలో నరేగా నిధులైన రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు తదుపరి గోపవరం గ్రామంలో నరేగా నిధులైన రూ 23.94 లక్షలతోనిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. చల్లపల్లి సచివాలయం మూడు నందు గడపగడపకు మన ప్రభుత్వం నిధులైన రూ.40 లక్షలతో నిర్మించనున్న మూడు సీసీ రోడ్లకు శంకుస్థాపన శిలాఫలకాలు ఆవిష్కరించి భూమి పూజ నిర్వహించారు అదేవిధంగా చల్లపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాలు సీసీ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాలు భూమి పూజలు నిర్వహించారు. సిఎస్ఆర్ వేదాంత నిధులైన రూ 26 లక్షలతో చల్లపల్లి కుసుమవారిపేట ఓహెచ్ ఎస్ఆర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన శిలాఫలకాలు ఆవిష్కరించి భూమి పూజ నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులైన రూ.40 లక్షలతో చల్లపల్లి సచివాలయం 1 సిసి రోడ్లు డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు అదేవిధంగా సచివాలయం రెండు నందు గడపగడపకు మన ప్రభు త్వం నిధులైన రూ.40 లక్షలతో వాసాలతిప్ప నందు సిసి రోడ్లు కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజ నిర్వహించారు. స్థానిక బాలయోగి ఘాటు నందు నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులను పంపిణీ చేశారు. పురపాలక సంఘ పరిధిలోని సాయమ్మ పేట నందు సిఎస్ఆర్ నిధులు రూ.8 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సంపదరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బి.మేరీ కుమారి, ఎంపీపీ కే.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం పాదగయలో అయ్యవారు... ఇదేం తీరు

### - ప్రధాన మండపంపై సెల్‌లో వీడియోలు చూస్తున్న అర్చకుడు



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** దక్షిణ కాశీగా విరాజుల్లుతున్న పిఠాపురం పాదయాక్షేత్రంలో రోజుకో వివాదం వెలుగు చూస్తుంది. నిన్నటి వరకు ఆలయ ఈవో ఏకపక్ష నిర్ణయాలతో భక్తులు ఇబ్బందులు పడితే... ఇప్పుడు ఆలయ అర్చకుని వంతయ్యింది. మహా శివరాత్రి మూడవ రోజు భక్తులు స్వామి వారి దర్శనానికి వచ్చే సమయంలో... ఆలయ ప్రధాన మండపం పై కూర్చుని సెల్ ఫోన్ లో వీడియోలు చూస్తూ కనిపించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న క్షేత్రంలో, ఆలయానికి వచ్చే ప్రముఖులకుమరియు భక్తులకు ఆలయ మర్యాదనిస్తూ... అత్యంత పవిత్రంగా భావించే మండపంపై కూర్చుని సెల్ ఫోన్ లో వీడియోలు చూడటం అర్చకులు నేర్చుకున్న సంస్కారమా అంటూ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు శఠగోపం పెట్టి, వేద ఆశీర్వచనం వచనం అందించవలసిన అర్చకుడు ఈ విధంగా ప్రధాన మండపంపై కూర్చుని సెల్ లో వీడియోలు చూడటంపై ఆలయానికి వచ్చిన భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ అర్చకుని విషమై మీడియా ప్రతినిధులు ఆరా తీయగా... అయ్యావారికి బదులుగా మరొకఅద్దె అర్చకుడు విధులు నిర్వహిస్తున్నారని, ఈయన మాత్రం ఎవరైనా బాగా కావాల్సిన (పెద్దలు) వారు వస్తేనే వెళతారట. ఏది ఆఏమైనా... భక్తులు అత్యంత పవిత్రంగా బావించే ఆలయంలో, ఆలయ ప్రతిష్టకుభంగం కలిగించే ఈ విధంగా వ్యవహరించే వారిపై చర్యలు చేపట్టి ఆలయ ప్రతిష్టను కాపాడాలని భక్తులు కోరుతున్నారు.

## దాట్ల సుబ్బరాజు ఇంటింటా ప్రచారం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** తాళ్లరేవు మండలంలోని శివారు ఆయకట్టుకు సాగు నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇంజరం వంతెన నిర్మించకుండా చేతులు దులుపుకున్న పరిస్థితుల వల్లనే ఈ రోజు రైతులు వేసవి రాకుండానే నీటి ఎద్దడిని ఎదర్కొంటున్నారని ముమ్మిడివరం టీడీనీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు బుచ్చిబాబు మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముమ్మిడివరం నియోజవకర్గంలోని తాళ్లరేవు మండలంలో పిల్లంక, గోవలంక, ఇంజరం, ఉప్పంగల గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజు ఇంటింటా తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత పిల్లంక గ్రామంలోని నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజల అనంతరం తన ప్రచారాన్ని ప్రారంభించారు. నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు సుబ్బరాజు వెంట నడిచి ఆయనతోపాటు ప్రజలను ఓటును అభ్యర్థించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి జరగాలంటే నిశ్వార్ధ పరుడు, అవినీతి రహితంగా పనిచేసిన దాట్ల సుబ్బరాజును అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని అభివృద్ధిని సాధించాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి సుబ్బరాజును గెలిపించాలన్నారు. గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోన్న సుబ్బరాజుకు ప్రజలు స్వాగతం పలికి ఆయన వెంట నడిచారు. అడుగడుగునా ఆయనకు హారతులు పట్టి బ్రహ్మరథం పట్టారు. ఈసందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన అంతమొందించి సుపరిపాలన తెచ్చేందుకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జాతీయ పార్టీ అయిన బీజేపీతో కలిసి ఈ ఎన్నికల్లో ముందుకు వచ్చారని, వారి త్యాగాలను గుర్తించి రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వంతో రాష్ట్ర అభివృద్ధిని సాధించాలని సూచించారు. తనను గెలిపిస్తే తాళ్లరేవు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమేకాక రైతుల ఇబ్బందులను తక్షణం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వికాస కార్యాలయంలో 'కొటక్ మహీంద్రా' ఇంటర్వ్యూలు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** "వికాస" కార్యాలయంలో ఈ నెల 13వ తేదీ బుధవారం "కొటక్ మహీంద్రా బ్యాంక్" లో అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని, వికాస కాకినాడ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన 30సం.లలోపు అభ్యర్థులు అర్హులన్నారు. వీరు ఆయా విభాగంలో అనుభవం కలిగి, ఇంగ్లీషు, హిందీ, తెలుగు భాషాల్లో నిష్ణాతులై ఉండాలి. ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుంది. వీరికి సం.రానికి 2.8 లక్షల నుండి 4.5 లక్షల వరకు జీతం ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 13వ తేదీ బుధవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌తో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు సెల్: 7799376444/9392284616, %షుషు.జఅఘ్నుఖుయిశీఎం.షీఎ సంప్రదించాలని వికాస కాకినాడ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.లచ్చారావు తెలిపారు.